నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శనివారం 4 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 4, 2023 | NALGONDA | పేజీలు : 12 PAGES

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధు బంద్

24 గంటల కరెంట్, రైతు బీమా ఉండదు

అరవయ్యేండ్లలో ఆ పార్టీ చేసిందేమీ లేదు

సమైక్య పాలనలో దేవరకొండలో కన్నపిల్లలను అమ్ముకున్న దుస్థితి

స్వరాష్ట్రంలో సంతోషంగా అన్ని వర్గాల ప్రజలు

కాంగ్రెస్, బీజేపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలి

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

దేవరకొండలో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్, ముఖ్యనాయకులు



బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, నాయకులు చెరుకు సుధాకర్, బీల్యానాయక్ తదితరులు

అరవయ్యేండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదేని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేస్తే రైతు బంధు రాదని, రైతు బీమా, 24 గంటల కరెంట్ పోతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలో శుక్రవారం జరిగిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని, అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో దేవరకొండ ప్రాంతం కరువుకాటకాలతో అల్లాడిందని, కన్నబిడ్డలను అమ్ముకునే పరిస్థితిని నాటి పాలకులు తెచ్చారని దుయ్యబట్టారు. ఏనాడూ ప్రజలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

*– దేవరకొండ, అక్టోబర్ 3*

8లో..

## తొలిరోజు 11 నామినేషన్లు

### ఎన్నికల నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ

3లో..

అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ షురూ అయ్యింది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ రాగా, శుక్రవారం నోటిఫికేషన్ విడులైంది. ఆర్‌ఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. తొలిరోజు జిల్లా వ్యాప్తంగా 11 నామినేషన్లు దాఖలయ్యాయి. నాగార్జునసాగర్ నుంచి ఒకరు, మునుగోడు నుంచి ముగ్గురు, మిర్యాలగూడ నుంచి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. నల్లగొండలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థితోపాటు స్వతంత్ర అభ్యర్థి.. నకిరేకల్ లో బీఎల్ ఎఫ్ అభ్యర్థితోపాటు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

*– నల్లగొండ, నవంబర్ 3*



శాలిగౌరారం : రామగిరిలో పూలు చల్లి, మంగళ హారతి పట్టి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

## మరోసారి అవకాశం ఇవ్వండి మీ సేవకుడిగా పనిచేస్తా

బీఆర్‌ఎస్‌తోనే మరింత అభివృద్ధి

ప్రజలే నా బలం, బలగం

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే

ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్

IVలో..

## అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్‌కే పట్టం కట్టండి



తిప్పర్తి మండలం ఎల్లమ్మగూడెంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పక్కన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్‌కుమార్, చాడ కిషన్‌రెడ్డి

సీఎం కేసీఆర్ సారథ్యంలోనే గ్రామాలు, పట్టణాల్లో ప్రగతి పరుగులు

కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం

నాయకులు అమ్ముడుపోయినా ప్రజలు బీఆర్‌ఎస్ వెంటే..

బీఆర్‌ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

తిప్పర్తి మండలంలో ఎన్నికల ప్రచారం

3లో..

## గుట్టలో టూరిజం పార్కు

డీపీఆర్ సిద్ధం చేస్తున్న అధికారులు

అందుబాటులోకి వస్తే పర్యాటకంగా మరింత అభివృద్ధి

గుట్టను దర్శించుకొని.. పార్కును విజిట్ చేసేలా ప్లాన్

ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు

అధికారంలోకి రాగానే ప్రారంభిస్తాం : ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

4లో..

దాతార్‌పల్లిలో ఏర్పాటుకు వడివడిగా అడుగులు

ఇప్పటికే 55ఎకరాల స్థలం గుర్తింపు



యాదగిరిగుట్ట మండలం దాతార్‌పల్లిలో టూరిజం పార్కు ఏర్పాటు చేసే ప్రదేశం

యాదగిరి గుట్ట సిగలో మరో కలికితురాయి చేరనున్నది. దాతార్‌పల్లిలో ఏర్పాటుకు టూరిజం పార్కు మంజూరైంది. ఇప్పటికే 55 ఎకరాల్లో స్థలాన్ని గుర్తించారు. వినూత్నంగా ఏర్పాటు చేసేందుకు డీపీఆర్‌ను సిద్ధం చేస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందనున్నది. ఇక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు దొరుకనున్నాయి. ఆధ్యాత్మిక ప్రాంతం యాదగిరిగుట్టను దర్శించుకున్న తర్వాత పార్కును విజిట్ చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. బోట్స్ క్లబ్, పార్కు, విల్లాలు, మినీ శిల్పారామం తదితర నిర్మాణాలు ఉండనున్నాయి. మూడోసారి అధికారంలో రాగానే పనులు ప్రారంభిస్తామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి తెలిపారు.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ)*